www.asthram.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి

# అస్త్రం

తెలుగు దినపత్రిక

శనివారం 2 ఆగస్టు 2025

హైదరాబాద్

సంపుటి : 1 సంచిక : 4 పేజీలు : 08 వెల:2/-

## రష్యాతో భారత్ చమురు బంధమే..

- తమకు చికాకు తెప్పించే అంశం
- అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో
- 'రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లే ఉక్రెయిన్‌లో మాస్కో యుద్ధ ప్రయత్నాలను నిలబెట్టడానికి సాయపడుతోంది.





## ఫిబ్రవరి నుంచి థర్మల్ వెలుగులు

- యాదాద్రి పవర్ ప్లాంట్‌లో 4,000 మెగావాట్ల విద్యుదుత్పాదన
- పర్యావరణ అనుమతులు రావడంతో ముమ్మరంగా పనులు
- మార్చి 2026 నాటికి మొత్తం ప్లాంట్ సిద్ధం చేసేలా కార్యాచరణ
- హామీ ఇచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టి

### కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదిక...

# అధ్యయనానికి కమిటీ ఏర్పాటు

- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు
- పీసీ ఘోష్ కమిషన్ ను నియమించిన రేవంత్ సర్కారు
- నివేదిక సమర్పించిన కమిషన్
- నీటిపారుదల శాఖ, న్యాయ శాఖ, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శులతో అధ్యయన కమిటీ



తెలంగాణలోని కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికపై తదుపరి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నివేదికను సమగ్రంగా అధ్యయనం చేసి, సారాంశాన్ని సిద్ధం చేయడానికి ప్రభుత్వం శుక్రవారం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో నీటిపారుదల శాఖ, న్యాయ శాఖ, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఆగస్టు 4న రాష్ట్ర మంత్రిమండలికి తన నివేదికను సమర్పించనుంది. ఆ తర్వాత క్యాబినెట్ సమావేశంలో ఈ నివేదికలోని సిఫార్సులు, అంశాలపై చర్చించి, తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకోనున్నారు. సుమారు 700 పేజీల నివేదికను పీసీ ఘోష్ కమిషన్ గురువారం నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. - మిగతా3లో



## రాహుల్ గాంధీ చిన్న పిల్లవాడేమీ కాదు

- భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ మద్దతు
- రాహుల్ వైఖరితో విభేదించిన కాంగ్రెస్ సీనియర్లు శశి థరూర్, రాజీవ్ శుక్లా
- ఇది దేశ ప్రతిష్ఠను దెబ్బతీయడమేనన్న కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు



## భారతీయులకు 10 లక్షల ఉద్యోగాలు.. మాతో కలవండి

- బలూచిస్థాన్ నేత కీలక ప్రతిపాదన
- భారత ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలకు బలూచ్ మానవ హక్కుల నేత లేఖ
- బలూచిస్థాన్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కీలక పిలుపు
- భారత నిపుణులకు 10 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పిస్తామని ప్రతిపాదన

## కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన పార్టీ

- దోస్తులకు దోచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి
- రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.ఫార్మా సిటీ భూముల వ్యవహారంలో మరోసారి తేలిపోయిందని అన్నారు. రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉందని చెప్పారు. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దుచేసి, భూములను తిరిగి ఇప్పిస్తామని హామీఇచ్చి, వాటిని ఇతర అవసరాలకు రేవంత్ మళ్లించడం అత్యంత నీచమైన చర్య అని విమర్శించారు. దోస్తులకు - మిగతా3లో



## మా దగ్గర ఆటంబాంబు లాంటి ఆధారాలున్నాయి

- ఈసీని విడిచిపెట్టే ప్రసక్తే లేదు..!
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఈసీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టింది
- ఆ విషయాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయి
- లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

## భారత్‌లో ఒక చిన్న వ్యాపారి కూడా ట్రంప్‌కు ఆర్థిక పాఠాలు నేర్పించగలడు

- భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ వ్యాఖ్యలపై మాజీ ప్రధాని దేవెగౌడ తీవ్ర ఆగ్రహం
- ట్రంప్ బెదిరింపులకు మోదీ ప్రభుత్వం లొంగలేదని ప్రశంసల వర్షం
- ట్రంప్ అస్థిరమైన, బాధ్యతారహితమైన నేత అని తీవ్ర విమర్శలు
- ట్రంప్ వ్యాఖ్యలను సమర్థించే విపక్ష నేతలకు దేవెగౌడ హితవు



### అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు


# చేయకూడదు



- కమ్యూనిస్టులు సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వల్లే మేం అధికారంలోకి
- అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను
- అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారు
- "తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు

హైదరాబాద్

అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. "తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నా. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో - మిగతా3లో



## తెలంగాణలో గొర్రెల కుంభకోణంపై ఈడీ సంచలన ప్రకటన

హైదరాబాద్

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకం కుంభకోణంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సంచలన ప్రకటన చేసింది. గొర్రెల పంపిణీ పథకంలో వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగినట్లు అధికారిక ప్రకటన చేసింది. 'గొర్రెల పంపిణీ పథకంలో - మిగతా3లో

## సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక



- ఉపరాష్ట్రపతి పదవిని భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల
- పదవి ఖాళీ అయితే వెంటనే భర్తీ చేయాలన్న నిబంధన ఉండటంతో ఉపరాష్ట్రపతి రాజీనామా అధికారికంగా ఆమోదం పొందిన వెంటనే సన్నాహాలు
- లోక్ సభ, రాజ్యసభల్లో సభ్యులంతా ఓటు హక్కు కలిగి ఉంటారు
- రాష్ట్రపతి ఎన్నికల్లో అయితే ఎమ్మెల్యేలు కూడా ఓటర్లుగా కూడా ఉంటారు.

# ఫిబ్రవరి నుంచి థర్మల్ వెలుగులు

**నల్లగొండ :** రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు అందించేందుకు యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ సిద్ధమవుతోంది. పవర్‌ప్లాంట్ నిర్మాణం లో ఒక్కో ఘట్టాన్ని విజయవంతంగా పూర్తిచేస్తున్న జెన్‌కో యంత్రాంగం విద్యుదుత్పాదన చేపట్టేందుకు అవసర మైన కార్యాచరణను ఒక్కోటిగా నెరవేరుస్తోం ది. శుక్రవారం కీలకమైన యూనిట్-1 నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అ నుసంధానించే ప్రక్రియను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రారంభించారు. జిల్లాలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి ఇప్పటి వరకు రెండు యూనిట్ల ద్వారా 1,600 మెగావాట్ల విద్యుదుత్పత్తికి లైన్‌క్లియర్ అయింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరునాటికి మిగిలిన మూడు యూనిట్లు కలిపి మొత్తం 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టడమేగాక దీన్ని గ్రిడ్‌కి అనుసంధానం చేసేందుకు అవసరమైన పనులన్నీ పూర్తిచేస్తామని జెన్‌కో ఇంజనీర్లు శుక్రవారం జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టికి వివరించారు.

ముమ్మరంగా సాగుతున్న పనులు..

థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ పర్యావరణవేత్తలు జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌లో కేసువేశారు. ఈ కేసుతో పర్యావరణ అనుమతులను కేంద్ర పర్యావరణ సంస్థ నిలిపివేసి, ప్రజాభిప్రాయసేకరణ చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు 2024 ఫిబ్రవరి 20న మరోసారి ప్రజాభిప్రాయసేకరణ చేపట్టి ఆమోదం తీసుకొని ఆ వివరాలనే జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌కు అధికారులు నివేదించారు. అనంతరం గ్రీన్ ట్రైబ్యునల్ కేసును కొట్టివేయడంతో, కేంద్ర పర్యావరణ సంస్థ అదే ఏడాది జూలై 5న అనుమతులు మంజూరుచేసింది. దీంతో అప్పటి నుంచి పనుల వేగం పెరిగింది. రాష్ట్ర ఇంధనశాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి స్వయంగా ప్రతీ వారం అధికారు లు, ఇంజనీర్లతో సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతికి లక్ష్యం విధించడంతో పనుల్లో వేగం పెరిగింది. మొత్తం ఐదు యూనిట్లకు శుక్రవారం నాటికి రెండు యూనిట్లకు సంబంధించి పూర్తి విద్యుదుత్పాదన ప్రక్రియ ప్రారంభమైంది. ఉత్పత్తయ్యే విద్యుత్‌ను గ్రిడ్ కు సైతం అనుసంధానం చేశారు. యూనిట్-4కు సంబంధించి ఇప్పటికే సింక్రనైజేషన్ ప్రక్రియ పూర్తిచేయగా, ఈ నెలాఖరుకు సీవోడీ (కమర్షియల్ ఆపరేషన్ డిక్లరేషన్) ప్రకటిస్తామని వెల్లడించారు. మూడో యూనిట్‌కు సంబంధించి వచ్చే సెప్టెంబరు నెలాఖరు కు సింక్రనైజేషన్ పూర్తిచేసి, అక్టోబరు నెలాఖరుకు సీవోడీ ప్రకటించాలని నిర్ణయించారు. చివరగా ఐదో యూనిట్‌ను డిసెంబరు నెలాఖరు నాటికి సింక్రనైజేషన్ పూర్తిచేసి, వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరునాటికి సీవోడీ ప్రకటించాలని ఉన్నతస్థాయి సమీక్షలో నిర్ణయించారు. అదే సమయంలో రైల్వేలైన్ల నిర్మాణం, స్టాక్‌యార్డులు, ఫ్లైయాష్ రవాణా చర్యలు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నవంబరు నెలాఖరునాటికి ప్లాంటు వద్ద రైల్వే యార్డుల పనుల పూర్తికి ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా ప్లాంట్ అధికారులు, సిబ్బంది నివాసాలకు ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిపనకు డిప్యూటీ సీఎం భట్టి భూమిపూజ చేశారు. దీన్ని 2027 నవంబరు నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు.

**పంద్రాగస్టులోగా ఉద్యోగాలు**

జాతి ప్రయోజనాలు, రాష్ట్ర ప్రగతి కోసం తరతరాలుగా కుటుంబాలకు ఆదరువైన భూములు ఇచ్చిన త్యాగధనులను ప్రభుత్వం గుర్తిస్తుందని, వారి కుటుంబాలకు అర్హతల మేరకు ప్లాంటులో ఉద్యోగాలిచ్చేందుకు కార్యాచరణ చేపట్టామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క శుక్రవారం మరోమారు ఉద్ఘాటించారు. అందులో భాగంగా ఇప్పటికే 112 మందికి ఉద్యోగాలిచ్చామని, మిగిలిన నిర్వాసితుల కుటుంబీకులందరికీ పంద్రాగస్టులోగా ఉద్యోగాలివ్వాలని జెన్‌కో ఉన్నతాధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు ఉద్యోగాలిచ్చే అంశంపై ఇక్కడి నుంచే ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలివ్వడంపై మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ హర్షం వ్యక్తం చేయడంతో పాటు, అధికారులు ఈ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని కోరారు. ఈ ప్రకటన నిర్వాసితులకు ఊరట కలిగింది. ప్లాంటు కోసం సేకరించిన 4,676 ఎకరాల భూమికి సంబంధించి 573 మందికి ఉద్యోగ కార్డులు ఇచ్చారు. వీరిలో ఇళ్లు సైతం కోల్పోయిన కుటుంబాలకు సంబంధించి ఇప్పటికే 112 మందికి ఉద్యోగాలు ఇవ్వగా, ఇళ్లు కోల్పోయినవారిలో ఉద్యోగార్హత కలిగిన మరో 21 మందికి, నిర్వాసితులు 440 మందికి కలిపి మొత్తం 473 మందికి ఈ ఆగస్టు 15లోగా ఉద్యోగాలిస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. దీంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అదే సమయంలో పవర్‌ప్లాంటులో అటవీహక్కులు కలిగిన భూములు కోల్పోయిన మరో 290 కుటుంబాలకు సైతం ఉద్యోగావ అకాశాలు కల్పించాలని నిర్వాసితులు కోరుతున్నారు. అదేవిధంగా పెండింగ్ పరిహారాలు, ప్లాంట్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన కపూర్‌తండా, మోదుగులకుంటతండాలకు చెందిన గిరిజన కుటుంబాలకు ఏర్పాటు చేసిన ఆర్‌అండ్‌ఆర్ (పునరావాస పునర్నిర్మాణ కేంద్రం) సెంటర్లలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కూడా దృష్టి సారించి పనులన్నీ పూర్తిచేయించాలని అధికారులను మంత్రులు ఆదేశించారు.

**అత్యవసరమైతే 30శాతం విదేశీ బొగ్గు**

యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ పనులు ప్రారంభించినప్పుడు 50శాతం విదేశీబొగ్గు, మరో 50శాతం స్వదేశీ బొగ్గుతో ప్లాంట్ నిర్వహిస్తామని ప్రభుత్వం పేర్కొంది. అనంతర కాలంలో మొత్తం స్వదేశీ బొగ్గుతోనే నిర్వహిస్తామని, తప్పనిపరిస్థితి ఎదురైతే, ఏదైనా ప్రత్యేక సందర్భంలో 30శాతం మేర విదేశీ బొగ్గును వినియోగించే ప్రయత్నం చేస్తామని తాజాగా ప్రభుత్వం ప్రకటించింది.

## అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నా. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలి” అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదిక... అధ్యయనానికి కమిటీ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

అనంతరం శుక్రవారం ఈ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ముఖ్యమంత్రి చర్చించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలను ఈ నివేదిక ప్రస్తావించినట్లు సమాచారం. ఈ నివేదిక ఆధారంగా దోషులుగా తేలిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలా లేదా అనే దానిపై మంత్రివర్గ సమావేశంలో చర్చ జరగనుంది. అలాగే, తప్పు చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోం

## తెలంగాణలో గొర్రెల కుంభకోణంపై ఈడీ సంచలన ప్రకటన

-మొదటిపేజీ తరువాయి

వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయి. మాజీ ఓఎస్డీ కల్యాణ్ ఇంట్లో సోదాలు చేశాం. 200లకుపైగా బ్యాంక్ పాస్‌బుక్‌లు సీజ్ చేశాం. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌లోనూ ఈ బ్యాంక్ ఖాతాలను ఉపయోగించారు. 31సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులు సీజ్ చేశాం. ఏడు జిల్లాల్లో రూ.253.93కోట్ల అక్రమాలు జరిగినట్లు కాగ్ నివేదికలో ఉంది. 33 జిల్లాల్లో రూ.వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయి. లబ్ధిదారులకు వెళ్లాల్సిన నిధులను ప్రైవేట్ వ్యక్తులు తమ సొంతఖాతాల్లోకి మళ్లించారు’అని తెలిపింది.

## ఆ బ్యాగ్ లు నిషేధం

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించడానికి జీహెచ్ఎంసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే నగరంలో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి రానుంది. దీనిలో భాగంగా 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను నిషేధించేందుకు రెడీ అవుతున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో ఈ కార్యక్రమం మొదలు కానుంది. అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు మినహాయింపులు ఉంటాయని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..హైదరాబాద్ వాసులకు జీహెచ్ఎంసీ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఈ నిర్ణయం గనక పటిష్టంగా అమలు చేస్తే ఇక భాగ్యనగరంలో ప్లాస్టిక్ కనుమరుగయ్యే అవకాశం ఉంది అంటున్నారు. ఇందుకోసం అధికారులు హైదరాబాద్‌లో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించేందుకు రెడీ అవుతున్నారు. ఇదే జరిగితే.. త్వరలోనే రాజధాని నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం పూర్తిగా ఆగిపోనుంది. ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గాను ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతుంది.దీనిలో భాగంగా భాగ్యనగరంలో త్వరలోనే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో అతి త్వరలోనే ఈ కార్యక్రమం మొదలు కానుంది. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. కానీ, అవి సరిగ్గా అమలు కాలేదు. ఇప్పుడు దీన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం జీహెచ్ఎంసీ ఏకంగా కొత్త చట్టాన్ని తీసుకురావడానికి రెడీ అవుతోంది.హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేధించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. దీని కోసం 2007 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ, ఇప్పటి వరకు అవి పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చలేదు. గతంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గాను.. రూ.5 వేల నుంచి రూ. లక్ష వరకు జరిమానా విధించేలా జీవోలు జారీ చేశారు. కానీ ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేయలేదు. ఈసారి మాత్రం నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని భావిస్తోన్న అధికారులు.. ఇందుకోసం జీహెచ్ఎంసీ చట్టాన్ని మార్చేందుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే.. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తారు. దీని ద్వారా హైదరాబాద్ నగరాన్ని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు లేని నగరంగా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారులు భావిస్తున్నారు. ప్లాస్టిక్ బ్యాన్ నిబంధనలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) వరకు అమలు చేయాలని యోచనలో ఉన్నారు. అయితే ముందుగా జీహెచ్ఎంసీ పరిధిలో.. ప్లాస్టిక్ బ్యాన్‌ను కఠినంగా అమలు చేయాలని భావిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చట్టంలో మార్పులు చేయనున్నారు.అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు ఈ ప్లాస్టిక్ వినియోగ నిషేధం నుండి మినహాయింపులు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎగుమతి కోసం ప్రత్యేక ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ తయారు చేసేవారికి, పాలు, పాల ఉత్పత్తుల ప్యాకింగ్ కోసం వాడేది, సీల్డు చేసిన వస్తువుల ప్యాకేజీలు, నర్సరీల వంటి అవసరాలకు ప్లాస్టిక్ వినియోగాన్ని అనుమతించనున్నారు.

# శరవేగంగా సాగుతున్న ఖైరతాబాద్ గణనాధుడి పనులు

**హైదరాబాద్ :** గణేష్ ఉత్సవాలు సమీపిస్తుండటంతో భాగ్యనగరంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. ఖైరతాబాద్ బడా గణేశుడు ఈసారి ‘శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి’గా 69 అడుగుల ఎత్తులో దర్శనమివ్వనున్నాడు. విగ్రహ తయారీ పనులు వేగంగా జరుగుతున్నాయి. పర్యావరణ హితమైన మట్టి, సహజ రంగులతో విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. భారీ వర్షాల నుంచి రక్షణ కోసం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేశారు. ఆగస్టు 27న వినాయక చవితి జరగనుండగా, లక్షలాది మంది భక్తుల కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.గణేష్ ఉత్సవాలు దగ్గర పడుతుండటంతో.. భాగ్యనగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటోంది. ఈ ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచే ఖైరతాబాద్ బడా గణేశుడి విగ్రహ తయారీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సంవత్సరం భక్తులకు స్వామివారు ‘ శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి ‘గా దర్శనమివ్వనున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ విగ్రహం 69 అడుగుల భారీ ఎత్తుతో రూపుదిద్దుకుంటుంది. ప్రస్తుతం మేకింగ్ పనులు జరుగుతున్నాయి. వీటి తర్వాత కలర్స్ విగ్రహానికి కలర్స్ వేయనున్నారు.ప్రతి సంవత్సరం వలే.. ఈ సారి కూడా మూడు నెలల ముందుగానే కర్రపూజతో విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిత్యం 50 మందికి పైగా



శిల్పులు, కళాకారులు అహర్నిశలు శ్రమిస్తూ.. ఈ భారీ విగ్రహానికి ప్రాణం పోస్తున్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, మట్టి, సహజ రంగులు, కర్ర వంటి పర్యావరణ హితమైన పదార్థాలతో విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. ఇది నిమజ్జనం సమయంలో పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా చూస్తుంది.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.. పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. వర్షం నుంచి విగ్రహాన్ని, పనిముట్లను రక్షించడానికి ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో గణపతిని రూపొందించడం ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేకత. ఈ సంవత్సరం ‘శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి’ అనే పేరులోనే ప్రపంచ శాంతి, సామూహిక శక్తి అనే సందేశం దానిలో దాగి ఉంది.సంవత్సరాల మాదిరిగానే.. ఈ ఏడాది కూడా లక్షలాది మంది భక్తులు ఖైరతాబాద్ గణపతి దర్శనానికి తరలివచ్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని, భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని కమిటీ సభ్యులు, పోలీసులు ప్రణాళికలు రచిస్తున్నారు. భక్తుల రద్దీని నియంత్రించడానికి, సురక్షితమైన దర్శనాన్ని కల్పించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు.గణేష్ చతుర్థి రోజున విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం, అనంత చతుర్దశి నాడు నిమజ్జనం కోసం భారీ క్రేన్‌ల సహాయం తీసుకోనున్నారు. హుస్సేన్‌సాగర్‌లో సురక్షితమైన, పర్యావరణ హితమైన నిమజ్జన ప్రక్రియను పూర్తి చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఈ సంవత్సరం వినాయక చవితి ఆగస్టు 27వ తేదీన జరుపుకోనున్నారు. ఇంకా దాదాపు నెల రోజుల సమయం ఉంది. ఆగస్టు 20వ తేదీ నాటికి దాదాపు పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి.

## భారత్‌లో ఒక చిన్న వ్యాపారి కూడా ట్రంప్‌కు ఆర్థిక పాఠాలు నేర్పించగలడు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై మాజీ ప్రధాని, జేడీ(ఎస్) నేత హెచ్‌డీ దేవెగౌడ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఆయన, ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరించిన వైఖరిని మనస్ఫూర్తిగా అభినందించారు. ట్రంప్ బెదిరింపులకు మోదీ సర్కార్ లొంగకుండా దేశ ప్రయోజనాలను కాపాడిందని ప్రశంసించారు. దేవెగౌడ రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, జాతీయ ప్రయోజనాల విషయంలో ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో దేవెగౌడ తన అభిప్రాయాలను వెల్లడించారు. “భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైపోయిందంటూ డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆధారరహిత, దురుసు వ్యాఖ్యలు నన్ను ఆశ్చర్యపరిచాయి. ఆయనో అస్థిరమైన, అనాగరికమైన, బాధ్యతారహితమైన నేత. మన దేశంలో గౌరవంగా, నిజాయతీతో వ్యాపారం చేసుకునే ఓ చిన్న వ్యాపారి, ఓ పేద రైతు కూడా ట్రంప్‌కు ఎన్నో ఆర్థిక పాఠాలు నేర్పగలరు” అని దేవెగౌడ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దేశ ప్రయోజనాల విషయంలో ఏమాత్రం రాజీ పడలేదని దేవెగౌడ స్పష్టం చేశారు. “ట్రంప్ బెదిరింపులకు భయపడకుండా, దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టారు. దేశ జనాభాలో సగానికి పైగా ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను కాపాడేందుకు మోదీ ప్రభుత్వం తీసుకున్న దృఢమైన వైఖరి అభినందనీయం. ఈ నిర్ణయం దేశ పునరుజ్జీవనానికి దారి తీస్తుంది” అని ఆయన పేర్కొన్నారు. భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని, అలాంటిది దానిని ‘చచ్చిపోయిన ఆర్థిక వ్యవస్థ’గా అభివర్ణించడం చూస్తుంటే ట్రంప్‌కు కళ్లు కనపడటం లేదో లేక సమాచార లోపమో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో, ట్రంప్ వ్యాఖ్యలను సమర్థిస్తున్న కొందరు ప్రతిపక్ష నేతల తీరుపై కూడా దేవెగౌడ మండిపడ్డారు. వారి నిరాశను అర్థం చేసుకోగలనని, కానీ ఇలాంటి పనులు చేస్తూ తమను, తమ పార్టీలను నాశనం చేసుకుని, ట్రంప్‌తో పాటు చరిత్ర చెత్తబుట్టలో కలిసిపోవద్దని ఆయన హితవు పలికారు.

## రాహుల్ గాంధీ చిన్న పిల్లవాడేమీ కాదు

భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ‘డెడ్ ఎకానమీ’ (నిర్జీవ ఆర్థిక వ్యవస్థ) వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమర్థించడం రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ వ్యాఖ్యలపై అధికార బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడుతుండగా, మరోవైపు సొంత పార్టీ సీనియర్ నేతల నుంచే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పడేసింది. ఈ పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదంపై కాంగ్రెస్ సీనియర్ నేతలు శశి థరూర్, రాజీవ్ శుక్లా స్పందిస్తూ.. రాహుల్ గాంధీ అభిప్రాయంతో తాము ఏకీభవించడం లేదని స్పష్టం చేశారు. భారత ఆర్థిక వ్యవస్థ బలహీనంగా లేదని, ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వాస్తవదూరమని వారు పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలే రాహుల్ వైఖరిని బహిరంగంగా తప్పుపట్టడం ఈ వివాదానికి కొత్త కోణాన్ని ఇచ్చింది. ఈ అవకాశాన్ని బీజేపీ బలంగా వాడుకుంటోంది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “రాహుల్ గాంధీ చిన్నపిల్లవాడేమీ కాదు. ప్రతిపక్ష నేతగా దేశ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. కానీ ఆయన దేశానికి వ్యతిరేకంగా ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారు” అని రిజిజు విమర్శించారు. రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన పార్టీలోని సీనియర్లే వ్యతిరేకిస్తున్నారని గుర్తుచేశారు. మరోవైపు, బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ మరింత ఘాటుగా స్పందించారు. “దేశ ఆర్థిక వ్యవస్థ చచ్చిపోలేదు, రాహుల్ గాంధీ విశ్వసనీయత మాత్రమే చచ్చిపోయింది” అంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ వ్యాఖ్యలు నిరాధారమైనవని ఆయన కొట్టిపారేశారు. ఈ వివాదం పార్లమెంటును సైతం కుదిపేసింది. తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ, “భారత ఆర్థిక వ్యవస్థ చచ్చిపోయిందన్న విషయం ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు తప్ప దేశంలో అందరికీ తెలుసు” అని రాహుల్ పేర్కొన్నారు. దీనిపై బీజేపీ ఎంపీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభలో గందరగోళం చెలరేగింది.

## భారతీయులకు 10 లక్షల ఉద్యోగాలు.. మాతో కలవండి:

భారతీయులకు 10 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పిస్తామంటూ పాకిస్థాన్ లోని బలూచిస్థాన్ నుంచి ఓ కీలక ప్రతిపాదన వచ్చింది. బలూచిస్థాన్ ను ఓ దేశంగా పేర్కొంటూ, తమ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతూ ప్రముఖ బలూచ్ మానవ హక్కుల పరిరక్షకుడు మీర్ యార్ బలూచ్, భారత ప్రభుత్వ, ప్రైవేట్ రంగ కంపెనీలకు శుక్రవారం ఓ లేఖ రాశారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్య దేశంగా, సాంకేతిక శక్తిగా ఉన్న భారత్.. బలూచిస్థాన్ అభివృద్ధికి అత్యంత సహజమైన, నమ్మకమైన భాగస్వామి అని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. దక్షిణాసియా, మధ్యప్రాచ్యం, మధ్య ఆసియా కూడలిలో ఉన్న బలూచిస్థాన్.. భౌగోళికంగా, ఆర్థికంగా అత్యంత కీలకమైన ప్రాంతమని మీర్ యార్ తెలిపారు. అరేబియా సముద్రం వెంబడి 1,000 కిలోమీటర్లకు పైగా తీరప్రాంతం, కీలకమైన సముద్ర వాణిజ్య మార్గాలకు దగ్గరగా ఉండటం వల్ల ఇది మధ్య ఆసియా, ఐరోపా, మధ్యప్రాచ్యానికి సహజమైన ముఖద్వారంగా ఉందని వివరించారు. ఈ ప్రాంతంలో ట్రిలియన్ల డాలర్ల విలువైన అరుదైన ఖనిజాలు, బంగారం, రాగి, చమురు, బొగ్గు, లిథియం, సహజ వాయువు నిక్షేపాలు ఉన్నాయని గుర్తుచేశారు. అపారమైన సంపద ఉన్నప్పటికీ, దశాబ్దాల దోపిడీ, ఆక్రమణల కారణంగా తమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛా, సార్వభౌమ బలూచిస్థాన్ గణతంత్రం సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తోందని, వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ఆర్థిక పరివర్తన తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఒక కొత్త దేశాన్ని నిర్మించే ఈ అద్భుత అవకాశంలో భారత నిపుణులు పాలుపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తమ దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా 30కి పైగా కీలక రంగాల్లో భారత నిపుణులకు 10 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మీర్ యార్ బలూచ్ వెల్లడించారు. ఆటోమొబైల్ రంగంలో 40,000, ఏరోస్పేస్‌లో 10,000, రైల్వేలు, రైళ్ల తయారీలో 20,500, పునరుత్పాదక ఇంధన రంగంలో 60,000 ఉద్యోగాలు ఉంటాయని ఉదాహరణగా పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా భారత్‌కు కేవలం వాణిజ్య ప్రయోజనాలే కాకుండా వ్యూహాత్మక భద్రత, ఇంధన భద్రతతో పాటు శాంతి కూడా లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన పార్టీ

-మొదటిపేజీ తరువాయి

దోచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి తెచ్చిన ఫ్యూచర్ సిటీకి అక్రమంగా భూములు కేటాయిస్తే స్థానిక రైతులే కాదు.. బీఆర్ఎస్ కూడా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.‘అల్లుడి ఫార్మా కంపెనీ కోసం కొడంగల్ లో దళిత, గిరిజనుల భూములను కొల్లగొట్టే కుట్రలను మొదలుకుని, అనుముల బ్రదర్స్ కోసం ఫ్యూచర్ సిటీ పేరిట అన్నదాతల భూములను చెరబట్టే పన్నాగాల దాకా.. రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉంది. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని ఫార్మా సిటీ భూముల వ్యవహారంలో మరోసారి తేలిపోయింది. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దుచేసి, భూములను తిరిగి ఇప్పిస్తామని హామీఇచ్చి, వాటిని ఇతర అవసరాలకు రేవంత్ మళ్లించడం అత్యంత నీచమైన చర్య.అడుగడుగునా అన్నదాతలు మర్లవడుతున్నా, ఏకంగా ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ కు మాత్రం బుద్ధిరావడం లేదు. ఫార్మా సిటీ రద్దైతే తమ భూములు తిరిగి వస్తాయని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొడుతున్న రేవంత్ రెడ్డికి కర్రుగాల్చి వాతపెట్టేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారు. ఓవైపు ఫార్మా సిటీ రద్దుచేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడం అటు ప్రజలనే కాదు, ఇటు న్యాయస్థానాలను కూడా మోసం చేయడమే. ఫార్మా సిటీ భూములను ఇతర అవసరాలకు మళ్లిస్తే, రైతులు తిరిగి భూములు పొందే హక్కును కూడా కాంగ్రెస్ కాలరాయడం క్షమించరాని నేరం.

# బెజ్జంకి మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు

**బెజ్జంకి :** మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయం 10.15 అయిన కూడా స్టాఫ్ నర్స్ లక్ష్మి, అటెంటర్ తప్ప ఆసుపత్రిలో సిబ్బంది ఎవరూ లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంప్లైంట్ రాసి డిఎం అండ్ హెచ్ ఓ కి పంపించి సమయానికి రాని వారిపై యాక్షన్ తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మండలంలో పలు గ్రామాల్లో ఏఎన్ఎం సిబ్బంది ఫీలింగ్ కి వెళ్లారని తెలుపగా ఇతర అధికారులతో ఫోన్ మాట్లాడి ఎంక్వైరీ చెయ్యాలని తెలిపారు. కుక్క కాటు ఆసుపత్రికి వచ్చిన రోగితో మాట్లాడుతూ వైద్యం బాగా చేస్తున్నారా సమయానికి వస్తున్నారా అనే విషయాలను ఆరా తియ్యగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని నివారణ ఇంజక్షన్ వేయాలని నర్సుని ఆదేశించారు. అటెండర్ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మెరుగైన వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు అందించి ఎరువుల వివరాలను ఆరా తీశారు. కేంద్రంలో బోర్డుపై రోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని యజమాని మధు కి తెలిపారు. రిజిస్టర్ లు వెరిఫై చేస్తూ రైతులకు భూమి ప్రకారము ఎరువుల అందజేయాలని ఇష్టానుసారంగా ఇలా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్టాక్ రికార్డు రాయడంలో పలు సూచనలు చేశారు. గోదాంలో ఎరువులు పరిశీలించి, స్టాక్ రిజిస్టర్, సేల్స్ రిజిస్టర్ లో ఉన్న వివరాలకు మ్యాచ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మసీ రిజిస్ట్రీ ఎన్ని చేశారని ఆరా తీసి పూర్తిచేయాలని ఏఈఓ కి తెలిపారు. స్టాకు గోదాం లో ఎరువులు సేల్స్ రిజిస్టర్ పూర్తి సమాచారాన్ని తీసుకురావాలని ఏడిఏ కి తెలిపారు.మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 73 శాంక్షన్ కి 59 గ్రౌండింగ్ అయ్యాయని సెక్రటరీ తెలిపారు. నిర్మాణం లో కల్లూరు మంజుల, బండి పల్లి మానేవ్వ, బండిపల్లి రాజవ్వ, బండి పల్లి లక్ష్మి ఇండ్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం పూర్తి చేస్తే అంతే వేగంగా మీ అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు. బేసిపేట్ పూర్తయినా కూడా పేమెంట్ రాలేదని లబ్ధిదారులు అడగగా, సెక్రటరీ బ్యాంక్ అకౌంట్ లో సాంకేతిక ప్రాబ్లం ఉందని, దానికి ఈ





కేవైసీ చేసుకుంటే త్వరగా పేమెంట్ కి ఎలాంటి ఇబ్బంది కలగదని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. అలాగే ఇందిరమ్మ నిర్మాణాల వలన నిర్మాణం సామాగ్రి కి రేట్లు ఎక్కువ పెంచారని లబ్ధిదారులు తెలుపగా తాసిల్దార్, ఎంపీడీవో పలు దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించి ధరలను స్థిరీకరణ చేయాల్సిందిగా ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ ఐ సౌజన్య, ఎంపీవో తదితరులు ఉన్నారు.

# నువ్వు పోలీస్వా లేక... కాంగ్రెస్ కార్యకర్తవా?

**రైతుకి అన్యాయం చేసినందుకు నిరసన తెలిపితే అరెస్ట్ చేస్తావా...?**

**మహిళా అని చూడకుండా బూతులు తిడుతావా...?**

**బోరు పీకి పక్కకి వేయడం..!రైతుని రోడ్డు మీద పడెసినట్టే...!**

**రైతు ఓదెలుకి న్యాయం చేయాలి.**

**మున్సిపల్ కమిషనర్ ను సస్పెండ్ చేయాలి..**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర**



**జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూరునగర్ నందు గత 30 ఏండ్లు గా బర్ల ఫామ్ పెట్టుకుని, పాలు అమ్ముతూ జీవనం సాగిస్తున్న కూరాకుల ఓదెలు - లలిత లకు చెందిన గేదెల ఫామ్ ను కూల్చివేసిన మునిసిపల్ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గేదెలను తోలి నిరసన తెలిపిన రైతు ఓదెలు ఇంటి వద్ద చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ వారికీ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సంఘీభావం తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...కూరకుల ఓదెలు యొక్క పశువుల కొట్టాన్ని చాలా దుర్మార్గంగా,ఈ రాష్ట్రంలో చట్టమే లేదన్నట్లు,నేను చెప్పేదే చట్టం అన్నట్లు కూలగొట్టడం జరిగింది. నిన్న పోలీసు, మున్సిపల్ అధికారులు ఇంత విచ్చల వీడి అధికారం ఎక్కడి నుండి వచ్చిందో అర్థం కావడం లేదని అన్నారు.పోలీసు అధికారులు చట్టాన్ని కాపాడాలి కానీ భూపాలపల్లి లో ఒక్కరి మోచేతి నీళ్ళు తాగడం సరికాదని,ఇదే కాదు భూపాలపల్లి లో చాలా జరుగుతున్నాయని అయినా ఎస్ పీ జిల్లా హెడ్ క్వార్టర్లోనే ఉన్నా కూతవేటు దూరంలో ఇంత దుర్మార్గం జరుగుతుంటే ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు. ఇక్కడుండేటట్టువంటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆయన ఎమ్మెల్యే కార్యకర్తగా పనిచేయాలనుకుంటే యూనిఫాం తీసి చేయాలని, లేదంటే ఖాకీ డ్రెస్ వేసుకుంటే సీ ఐ గా వ్యవహరించాలని చెప్తున్నారు. ఈ సందర్భంగా సీ ఐ కి ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తున్న మీరు చిన్న వయసు వారు,మీకు ఇంకా చాలా భవిష్యత్ ఉందనిఎమ్మెల్యేకి అనుచరుడిగా పనిచేయడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే ఏది చెపితే అది చేయడం సరియైన పద్ధతి కాదనిఈ స్కూల్ కి భూమి దానం చేసినటువంటి మోహినోద్దీన్ ఈ స్కూల్ బాట కోసం ఆనాడే 12 ఫీట్స్ రోడ్డు ఇవ్వడం జరిగిందని అందులో రోడ్డు నిర్మించాలని,ప్రైవేట్ ప్రాపర్టీలో దౌర్జన్యంగా రోడ్డు వేయడానికి మీకు అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఇక్కడ ఉన్న ఎకరం భూమి యొక్క ప్రవేట్ వ్యక్తులకు లాభం చేయడం కొరకు దుర్మార్గంగా రోడ్డు వేయడం ఏంటి. ఈ భూమిలో స్థానిక ఎమ్మెల్యేకు వాటా ఉందని ఆయన కార్యకర్తలు కావటం ఉందా లేక పోలీస్ అధికారులకు ఉందా , రెవెన్యూ అధికారులకు వాటా ఉందా,లేక మున్సిపల్ అధికారులకు వాటా ఉందా అని వివరించాలని అన్నారు. అమాయకులైనటువంటి నోరులేనటువంటి వ్యక్తులను ఎంత ఘోరంగా ఇబ్బంది పెట్టడం ఏదైతే ఉందో మంచి పద్ధతి కాదు.వారు అనుకుంటూ ఉండవచ్చు అధికారం శాశ్వతంగా ఉంటుంది, సీఐగా ఎప్పటికి ఉంటామని మేం చెప్తా ఉన్నాం ఇలాంటి దుర్మార్గాలు చేస్తే మాత్రం ఖచ్చితంగా ఎవరికైతే అన్యాయం చేస్తారో వారి పక్షాన మేము ఉంటాం వారికి అండగా ఉంటాం వారి మీద చొట్ట పరంగా న్యాయపరంగా చేయాల్సినటువంటి న్యాయం చేస్తాం అందుకు కావాల్సిన ప్రోసిడింగ్స్ మా పార్టీ తరఫున టేక్ ఆఫ్ చేస్తాం. ఎవరిచ్చారండి వీళ్ళకి ఈ అధికారం పట్టా ల్యాండ్లో ప్రవేట్ ప్రవర్తిలో రోడ్డు వేసే అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. ఎవరైతే రైతు యొక్క పశువుల కొట్టం కొలగొట్టారు వారు ఆవేదన వ్యక్తం చేస్తూ నాకు న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోకి బర్లను తోలి నిరసన చేస్తే వారిని అరెస్టు చేసి రాత్రి 12 గంటలకు వదిలిపెట్టడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులను హెచ్చరిస్తున్నాను తక్షణమే వారి యొక్క బర్ల షెడ్డును నిర్మించి వారికి అండగా ఉండకపోతే కబడ్దార్ మేం తప్పకుండా ఇది ఎండింగ్ అయ్యేవరకు వారికి న్యాయం జరిగే వరకూ వారి పక్షాన పోరాడుతామని తెలియజేస్తున్నాం. చట్టం ఒకరు చుట్టం ఇంకొకరికి వేరే అనే పద్ధతిలో ఉద్యోగం చేస్తున్నారు. ఈరోజు ఉండేటటువంటి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు చెప్తా ఉన్నాం. మీరు చేయాలనుకుంటే నిజాయితీకి నిష్పక్షపాతంగా ఉద్యోగం చేయండి లేదా మీరు ఇక్కడి నుంచి వెళ్ళిపోతే బాగుంటుంది, అంతేగాని ఇంత దుర్మార్గంగా ఎమ్మెల్యే చెప్తే చేస్తానంటే మాత్రం చూస్తూ ఊరుకోం. జిల్లా కలెక్టర్ గారికి ఒక విజ్ఞప్తి ఈరోజు మొదలు గారి పక్షాన కోరేది ఏమిటంటే ఈ మున్సిపల్ కౌన్సిలర్కి ఇంత విస్తృతమైన అధికారాలు ఎవరు ఇచ్చారు. ఈ మున్సిపల్ కమిషనర్ను నేను గతంలో శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు ఇతనిపై అవినీతి ఆరోపణలు డిజిల్ అక్రమంగా తీసుకోవడం, చేయని పనులు చేసినట్టుగా బిల్లులు పెట్టుకోవడం, డబ్బులు డ్రా చేస్తున్న సందర్భంగా మున్సిపాలిటీ ఆ రోజు సరెండర్ చేయడం జరిగింది. ఆరోజు సరెండర్ చేస్తే ఉద్యోగంలో ఇబ్బందులు వస్తాయి అని రిక్వెస్ట్ చేసుకుని లాంగ్ లీవ్ పెట్టి ట్రాన్స్ఫర్ అయి వెళ్లిపోయిన వ్యక్తిని మళ్లీ ప్రభుత్వ మారగానే ఈ అవినీతి అధికారిని తీసుకొచ్చి ఇక్కడ పెట్టడంలో అంతర్యం ఏమిటని అర్థం కావడం లేదు. అంటే ఆరోజు అవినీతిపరుడు గా అధికారి మరి ఈరోజు అవినీతిలో వాటా ఇస్తానని అధికార యంత్రంగానికి చెప్పిండా, లేక ఇక్కడ ఉన్నటువంటి నాయకుని ప్రసన్నం చేసుకొని ఈ పోస్టింగ్ తీసుకున్నారో తెలియదు కానీ ఈ రోజు ఆయన వచ్చిన తర్వాత అవినీతి విలయ తాండవం చేస్తుంది. మున్సిపాలిటీలో ఎక్కడా కూడా చెత్త తీసిన దాఖలలు లేవు,ఎక్కడా కూడా పారిశుధ్య పనులు జరగడం లేదు, కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేవారు లేరు. మున్సిపల్ కౌన్సిల్ పదవి అయిన తర్వాత కమిషనర్ యొక్క పద్ధతి ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నాడు.మీ ముందే మేము ఫోన్ చేస్తున్న లిఫ్ట్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ రోజు ఓదెలుకి జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ కమిషనర్ ని సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.వారి వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లను, సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎస్పీలు

**వనపర్తి :** వనపర్తి పట్టణ శివారు పెబ్బేర్ రోడ్డు మెడికల్ కాలేజ్ , వే సైడ్ మార్కెట్, కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు, సీసీ కెమెరాలను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , జిల్లా ఎస్పీ రావులగిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ శివారులోని ఈ కూడలిలో హైమాస్ట లైట్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా మెడికల్ కళాశాల విద్యార్థుల తోపాటు పట్టణ వాసులకు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద నిఘా నేత్రాలతో సమానమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా గ్రంధాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, బీఎస్పిఖ వెంకటేశ్వర్లు, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి మండల అధ్యక్షులు రవికిరణ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలముపాలెంలో ఎన్టీఆర్ భరోసా వితంతు పెన్షన్ పంపిణీ చేసిన సర్పంచ్ చింతకాయల



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ :**

ప్రజల కోసం అనుక్షణం పరితపించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ సర్పంచ్ ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర మత్స్యకార సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు పేర్కొన్నారు, ముత్యాలంపాలెం సచివాలయం లో, శుక్రవారం లబ్ధిదారులకు వితంతు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతకాయల సుజాత ముత్యాలు మాట్లాడుతూ గత ఐదేళ్లు పరదాల సీఎంను చూశామని.. ఇప్పుడు ప్రజా ముఖ్యమంత్రిని చంద్రబాబును చూస్తున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబునాయుడు నేరుగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లు అందించడం హర్షణీయం.. అభినందనీయమన్నారు. అనతరం కూటమి నాయకులు మరియు సచివాలయం ఇబ్బందితో కలిసి లబ్ధిదారులకు వితంతు పింఛన్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రజినీ, మండల కోప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, కూటమి నాయకులు ఒలిశెట్టి అప్పలరాజు, అర్జిల్లి అప్పలరాజు, చింతకాయల అప్పారావు, సచివాలయం సిబ్బంది, సత్యనారాయణ, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ :**

పరవాడ మండలం తానాం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉమెన్ ఎస్ఐ మహాలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 230 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ మోసాలు, ఇవ్‌టీజింగ్, మహిళా భద్రత, ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో భద్రతా చైతన్యం పెంచే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం మంచి స్పందనను పొందింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నేను తప్పు చేయలేదు...

**హైదరాబాద్ :** తాను ఎలాంటి తప్పు చేయలేదని, త్వరలో అన్ని విషయాలను బయటపెడతానని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత అన్నారు. ఆమెను పోలీసులు తమ కస్టడీకి తీసుకున్నారు. అంతకుముందు గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమెను నార్త్ జోన్ డీసీపీ కార్యాలయానికి విచారణ నిమిత్తం తరలించారు. గోపాలపురం పోలీసులు ఆమెను ప్రశ్నించనున్నారు. కోర్టు ఆమెను 5 రోజుల పోలీసు కస్టడీకి అనుమతించింది.గాంధీ ఆసుపత్రి వద్ద ఆమె మాట్లాడుతూ, తాను ఎలాంటి తప్పు చేయలేదని అన్నారు. ఒక ఆర్మీ వ్యక్తి తనపై తప్పుడు ఆరోపణలు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. త్వరలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ఆమె అన్నారు.సృష్టి సరోగసి అక్రమాల కేసులో డాక్టర్ నమ్రత ఏ1గా ఉన్నారు. సరోగసి పేరుతో ఆమె పలువురు దంపతులను మోసం చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఏజెంట్ల సాయంతో అసోంకు చెందిన మహిళల నుంచి పిల్లలను కొనుగోలు చేసి తీసుకువచ్చి, ఆయా దంపతులకు వారి బిడ్డలుగా అప్పగించే వారని ఆరోపణలు వున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వీర్యం, అండాలు సేకరించి ఇతర రాష్ట్రాల్లో విక్రయించారు.

## కంటోన్మెంట్‌లో రేషన్ కార్డుల పంపిణీ పాల్గొన్న మంత్రి పొన్నం

**కంటోన్మెంట్ :** తెలంగాణ లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో అర్హులైన పేద ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కలెక్టర్ హరిచందన చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అర్హులైన ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డులను అందచేస్తు చేయుత అందిస్తున్నట్లు వెల్లడించారు.కంటోన్మెంట్ లోని 1150 మందికి రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వంలో ఉప ఎన్నికలు, ఎన్నికల సమయంలోనే ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడమే మా ధ్యేయమని అన్నారు.ఆషాఢ మాసంలో బోనాల పండుగ సంబరాలు జరిగితే శ్రావణమాసంలో రేషన్ కార్డుల సంబరాలు జరుగుతున్నాయన్నారు.ఎమ్మెల్యే అనర్హత పిటిషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,తెలంగాణ శాసనసభ స్పీకర్ తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. సారథి పోర్టల్ విషయంపై ఇప్పటివరకు ఫిర్యాదులు లేవని ప్రారంభ దశలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు.

# తెయూను ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చడమే కాంగ్రెస్ లక్ష్యం

**...తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచారెడ్డి చరణ్**

నిజామాబాద్ సామాన్యుడి అస్త్రం ప్రతినిధి:



ఉమ్మడి జిల్లాల ఎడ్యుకేషనల్ హబ్ గా విశ్వవిద్యాలయాన్ని మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు , తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచరెడ్డి చరణ్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంచరెడ్డి చరణ్ మాట్లాడుతూ దశాబ్ద కల ఉమ్మడి నిజామాబాద్ ప్రజల వాంఛ అయినటువంటి విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు పట్ల సీఎం రేవంత్ రెడ్డికి అలాగే విశ్వవిద్యారానికి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేపించడంలో కీలక పాత్ర పోషించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మొదటి నుండి జిల్లాలో ఉన్నత విద్య అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను స్థాపించిందని అందులో భాగంగా జిల్లాకు మెడికల్ కాలేజ్ తో పాటు జిల్లాలో తెలంగాణ విశ్వవిద్యాలయం స్థాపించిందని ఆయన అన్నారు. 2006లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటైన తెలంగాణ విశ్వవిద్యాలయం 2014 వరకు అభివృద్ధిలో పరుగులు పెట్టిందని కానీ 2014 నుండి దాదాపు పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని, మళ్ళీ ఇప్పుడు వచ్చిన ప్రజా ప్రభుత్వంలో విశ్వవిద్యాలయంలో అభివృద్ధి కి అడుగులు పడుతున్నాయని అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాలలో మంజూరు చేసిందని ఆయన అన్నారు. తాము ఎన్ఎస్ యు ఐ విద్యార్థి విభాగంలో పని చేసినప్పటి నుండి విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు విశ్వవిద్యాలయానికి కావాల్సిన మౌలిక సదుపాయాల పట్ల నూతన కోర్సుల ఏర్పాటు బడ్జెట్ లో కేటాయింపులు నూతన భవనాల నిర్మాణం వంటి వాటిని ఎప్పటికప్పుడు ఎన్ ఎస్ యు ఐ విభాగం పక్షాన ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,కి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి , షబ్బీర్ అలీకి తెలియజేస్తుండే వారమని దాంతో వారు స్పందించి విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పడ్డారని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా విశ్వవిద్యాలయానికి బడ్జెట్ కేటాయింపులలో నిధులు పెంచడంతోపాటు విశ్వవిద్యాలయం సర్వతోముఖాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ.వీ.యు.వి కార్యనిర్వహక అధ్యక్షుడు లాల్ సింగ్, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు జైత్ రామ్, టి ఎస్ ఎఫ్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నగర అధ్యక్షుడు అష్రఫ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, మీరాన్ అలీ, అజయ్ ,సుభాష్ ,కౌశిక్ సాయి ,తేజ ,పవన్, సాయి ,సోను ,అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ వైన్ షాప్ నుంచి బెల్ట్ దందా

**విచ్చలవిడిగా బెల్టుకు సరఫరా**
**బారండ్ రెస్టారెంట్ల సిట్టింగ్**
**నిద్రమత్తులో ఎక్సైజ్ శాఖ**

రాజనగరం మండలం. సామాన్యుడు అస్త్రం



మండలంలో రాజనగరం జిఎస్ఎల్ హాస్పటల్ ఉన్న హ్యాపీ వైన్ షాప్ నుండి పల్లె గ్రామాల్లో ఉన్న బెల్టు షాపులకు విచ్చలవిడిగా మద్యం సరఫరా అవుతుంది. పల్లె గ్రామాలకు సంచులతో బెల్టు వ్యాపారస్తులు విచ్చ లవిడిగా పట్టుకెళ్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక వ్యక్తికి మూడు బాటిల్ కన్నా ఎక్కువ ఇవ్వకూడదని పల్లె గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని జీవో ప్రకారం మాత్రమే నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. ప్రభుత్వానికి జీవోకి వ్యతిరేకంగా రాజనగరం హ్యాపీ వైన్ షాప్ యాజమాన్యం చట్ట విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. సంచులతో బెల్టులకు సరఫరా చేసిన మూడు బాట్లు కన్నా ఎక్కువ ఇచ్చిన మొదటి కేసు కింద ఐదు లక్షల రూపాయల జరిమానా ఇదించడం జరుగుతుందని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు నిర్వహించారు. ఈ ఆదేశాలు హ్యాపీ వైన్ షాప్ కి ఎక్సైజ్ శాఖ అధికారులు ఐదు లక్షల రూపాయలు జరిమానా విధిస్తారా లేకపోతే వైన్ షాప్ యాజమాన్యానికి తలవంచుతారా అనేది చూడాలి ...?

**వైన్ షాప్ పక్కనే బార్ అండ్ రెస్టారెంట్**

హ్యాపీ వైన్ షాప్ పక్కనే కుర్చీలతో చిట్టింగ్ ఏర్పాటు చేసే బార్ అండ్ రెస్టారెంట్ లాగా నిర్వహిస్తున్నారు.ఎక్సైజ్ అధికారులు వివరణ కోరేందుకు ఫోన్ లో ప్రయత్నం చేయగా పొంతన లేని సమాధానం చెప్పడం మధ్యలోనే ఫోన్ కట్ చేయడం జరిగింది.

**ఎక్సైజ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం**

బెల్టుకు అక్రమ మద్యం తరలింపు పైన రాజమహేంద్రవరం ఎక్సైజ్ కమిషనర్ సిహెచ్ లావణ్య దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది

# పాలకులకు కనువిప్పు కలిగేలా పోరాటాలు నడిపిన గొప్ప వ్యక్తి అన్న బాహూ సాటే





సామాన్యుడి అస్త్రం నిజామాబాద్ ప్రతినిధి:

తన సాహిత్యంతో ప్రజలను నిరంతరం చైతన్యం చేస్తూ పాలకులకు కనువిప్పు కలిగేలా పోరాటాలు నడిపిన గొప్ప వ్యక్తి అన్న బాహూ సాటే అని నుడా చైర్మన్ కేశవేణుఅన్నారు. శనివారం సాహిత్య సామ్రాట్ లోక్ షాహిర్ అన్నబాహు సాటే 105వ జయంతి సందర్భంగా నగరంలోని చంద్రశేఖర్ కాలనీ బైపాస్ రోడ్డు చౌరస్తాలో నుడా చైర్మన్ కేశవేణు జెండా ఆవిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా కేశవేణు మాట్లాడుతూ వివక్షను ఎదుర్కొంటూ బడికెళ్లి చదువు నేర్చుకున్నా మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు అయితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాగా సంఘ శ్రేయస్సు కోసం కృషి చేస్తే అలాంటి సంఘ శ్రేయస్సు కోసం బడికి వెళ్లి చదువుకోకుండానే ఏకలవ్య శిష్యుడుగా అక్షర జ్ఞానం సంపాదించి సమాజానికి వెలుగు దారి చూపెట్టిన సాహిత్య సామ్రాట్ గా ఈ దేశంలో పేరు గడించిన ఒకే ఒక్కడు లోక్ షాహిర్ అన్న బాహూసాటే అని కొనియాడారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషం ఉందన్నారు. ఆయన ఆశయాలను మహారాష్ట్రకే పరిమితం కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కూడా కొనసాగిస్తామని అందులో నిజామాబాద్ జిల్లా ముందు వరసలో ఉంటుందని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్ మాదిగ, అన్న బాహూ సాటే సంగం జిల్లా అధ్యక్షులు గంగాధర్ గాయక్వాడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు సంఘం సాయిలు,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు బట్టు వేణు, అన్న బాహూ సాటే సంఘం జిల్లా నాయకులు సాయి కాంబ్లె, మేనత్కార్ శంకర్, కేశవ్ గైక్వాడ్, జట్టె గణేష్, గంగారాం, కేర్బజ్ జంగ్లే, పాండురంగ్ తదితరులున్నారు.

## సంక్షేమ హాస్టల్స్ సమస్యలుపై వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ పోరాటం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ :



వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య పిలుపు మేరకు గత నాలుగు రోజులగా జిల్లా పరిధిలోగల బీసీ, ఎస్టీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్ ను సందర్శించి భోజనం, వసతులు, పారిశుద్ధ్యం తదితర విద్యార్థుల సమస్యలు గురించి తెలుసుకుని కలెక్టర్ కార్యాలయంలో వై సత్యనారాయణ రావుకి వినతి పత్రం అందచేశారు. ఈ సమావేశంలో వైయస్ఆర్ స్టూడెంట్ యూనియన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డపల్లి హేమంత్ కుమార్ మాట్లాడుతూ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు డైట్,కాస్మెటిక్ చార్జీలు పెంచాలని, సరిపడా రూమ్స్ కేటాయించాలని విద్యాశాఖ మంత్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని యోగంధ్రకు ఖర్చుపెట్టిన 300కోట్లు రూపాయలు విద్యార్థులు భవిష్యత్తు కోసం ఖర్చుచేస్తే రాబోయే కాలంలో విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసిస్తారని చెప్పారు. ఒక నెల రోజులలో మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వం వెంటనే హాస్టల్లో అభివృద్ధి చేయలేని పక్షంలో కలెక్టరేట్ ముందు నిరహార దీక్ష చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు రాయ్ రాజా (అనకాపల్లి), అప్పలనాయుడు(ఎలమంచిలి), కిలాడ శ్రీనివాస్ (నర్సీపట్నం), పెందుర్తి నియోజకవర్గం వాలంటీర్లు విభాగం అధ్యక్షులు అవగ్గడ శ్రీనివాస్, అనకాపల్లి సోషల్ మీడియా శ్రీకాంత్, నవీన్, మురళి, మణికంఠ, వెలుగుల కిట్ట, డానీ, శ్యామ్, మడక కార్తీక్, కళ్యాణ్, దొడ్డి సాయి, శ్రీను, తులసిరామ్, రియాజ్, ప్రభాకర్, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలు సడలించాలని కమిషనర్‌కు వినతి

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :



నిరుపేదలు గతంలో తమ సొంత స్థలంలో బేస్మెంట్ నిర్మాణం చేసుకున్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకాశం కల్పించాలని నిబంధనలు సడలించాలనీ కోరుతూ శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, ఎండి కాలిద్ హుస్సేన్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో ఇంటి నిర్మాణం కోసం అప్పులు తీసుకుని వచ్చి బేస్మెంట్ వరకు కట్టుకున్నారని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకాశం లేదని అన్నారు. దీని వల్ల ఎంతోమంది నిరుపేదలు లబ్ధి పొందలేక పోతున్నారని అటువంటి వారికి సడలింపు ఇవ్వడం ద్వారా అవకాశం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం ఎండి కాలిద్ హుస్సేన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



సామాన్యుడి అస్త్రం నిజామాబాద్ ప్రతినిధి:

తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ప్రస్తుతం తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలలో సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని కళాశాలకు అనుమతులు ఇచ్చారని, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఎంతో కృషి చేశారని మోత్కురి నవీన్ గౌడ్ అన్నారు.యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు కృషి చేసినందుకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం హైవే రోడ్డుకు దగ్గర ఉన్నందున, అలాగే రైలు సదుపాయం ఉన్నందున, పంట భూములు ఉన్నందున అలాగే రకరకాల కూరగాయల పంటలు పండిస్తున్న నేపథ్యంలో ముఖ్యంగా వరి పంట ప్రసిద్ధి చెందిందన్నారు. కావున అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని , నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో అగ్రికల్చర్ డిగ్రీ కాలేజ్ కు కావలసిన భూమిని సేకరణ చేసి ప్రభుత్వానికి ఇస్తామని నియోజకవర్గ ప్రజల తరఫున నుండి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు భూమి ఇస్తామని కోరారు.ఈ కార్యక్రమంలో ఇందల్వాయి సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ గోపాల్, డైరెక్టర్ ధన్ల రాజన్న, ఎంపిటిసి పరశురాం నాయక్, బద్దం రెడ్డి, నల్లవెల్లి రవీందర్, మోతిలాల్, శ్రీనివాస్, అమ్రీ బాయ్, భూమన్న, రాజా గౌడ్, నవీన్, సురేష్ నాయక్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రకాశం జిల్లాలో పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక: జిల్లా స్టాఫ్ రిపోర్టర్)

ప్రకాశం జిల్లా, దర్శి మండలంలోని తూర్పు వీరాయపాలెం గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించుటకు విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ గారు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోల బాల వీరాంజనేయ స్వామి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి , కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , దర్శి టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి గొట్టిపాటి లక్ష్మీ పరిశీలించారు.

## పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ :** స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఈరోజు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు స్కార్ఫ్ లు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ. సమాజ సేవ కొరకు సిద్ధంగా ఉంటాము అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుంది,

# రైతాంగ సాయుధ పోరాటంలో అమరజీవి గెరిల్లా యోధుడు కామ్రేడ్ కాసం

జనగామ,ఆగస్టు 01 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



కాకల తీరిన కమ్యూనిస్టు యోధులు కాసం కృష్ణమూర్తి ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకపోవడమే వారికి వారి ఆశయాల కొనసాగింపు 19వ వర్ధంతి సభలో బూడిద గోపి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరజీవి గెరిల్లా యోధుడు కామ్రేడ్ కాసం కృష్ణమూర్తి పాత్ర అమోఘమైనదని వారి పోరాట చరిత్ర ఒక్కొక్క ఘట్టం ఎంతో వేరోచితమైనదని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి అన్నారు ఈరోజు సిపిఎం జనగామ జిల్లా కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ కాసం కృష్ణమూర్తి 19వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ జనగామ ప్రాంతం అంటేనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అంకురార్పణ చేసి ఊపిరిలోదిన గడ్డ ఈగడ్డలోని నిర్మల గ్రామంలో కృష్ణమూర్తి జన్మించి జనగామ పట్టణంలోని ప్రెస్టేన్ స్కూల్లో మెట్రోకులేషన్ పూర్తి చేసి తను ఆనాడు నిజాం ప్రభుత్వంలో ఉద్యోగం అవకాశాలు కల్పిస్తామన్నా కూడా వాటిని లెక్కచేయకుండా ఈసమాజంలో దోపిడి అంతం కావాలి వెట్టి చాకిరి పోవాలి దున్నేవాడికి భూమి కావాలని అంటరానితనం నిర్మూలించాలని ఆంధ్ర మహాసభ ఏర్పాటు జరిగి ఆంధ్ర మహాసభ సేనాని ఆరుట్ల రామచంద్రారెడ్డి నాయకత్వంలో సంఘం లో చేరి సభ్యత్వం పొంది సంఘం స్ఫూర్తితో దేవరుప్పుల మోత్కూరు పాలకుర్తి జనగామ ప్రాంతాలలో సంఘ విస్తరణ కోసం కృషి చేసిన గెరిల్లా యోధుడు పోరాట విస్తరణ భాగంలో రంగారెడ్డి జిల్లా బాధ్యతలు పార్టీ పంపితే రాచకొండ గుట్టల్ని ఆధారం చేసుకుని భువనగిరి ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా చుట్టూ అమరాబాద్ అడవుల వరకు జాగిర్దారులకు జమీందారులకు భూస్వాములకు నైజాం ప్రభుత్వానికి సింహ స్వప్నమై ప్రజల్ని సమీకరించి భూములు పంచి దొరల భూస్వాములు అకృత్యాలను ఆగడాలను అడ్డుకున్న గొప్ప యోధుడు కృష్ణమూర్తి అని కొనియాడారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక కార్మికుల నిర్మించాడని వారి పోరాటపాటిమను గుర్తించిన భారత ప్రభుత్వం తామర పత్రం బహుకరణ చేసి రాష్ట్రపతి అవార్డు ఇచ్చిందని గౌరవించిందని తెలిపారు.వారి ఆశయాల సాధన కోసం సిపిఎం కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు

ఈరోజు దేశంలో కలిసున్నా ప్రజలలో మత విద్వేషాలు రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ కార్పొరేట్ ప్రైవేటు అనుకూల విధానాలకు వ్యతిరేకంగా దేశంలో పెరిగిపోతున్న అసహన పరిస్థితులకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఈ దేశ సౌభ్రాతత్వం సమగ్రతను కాపాడుటకు పోరాటలే సరియైన మార్గమని ఇదే వారి ఆశయాల కొనసాగింపు అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పట్టణ కమిటీ సభ్యులు పోతులూరి ఉపేందర్ ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం బాల్న వెంకట మల్లయ్య పల్లె లలిత నాయకులు గాడ్ శివ ధరావత్ మహేందర్ లింగాల బండ సౌందర్య సుగుణ ఉపేందర్ మమత దూసర నాగరాజు కొండ పాండు మైసయ్య ఎండి మునీర్ మల్లేష్ రాజ్ కనకాచారి ఆర్య తదితరులు పాల్గొన్నారు

# జనగామ పట్టణంలో శిధిలావస్థలో ఉన్న బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం రాస్తారోకో

జనగామ,ఆగస్టు 01 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు రైల్వే లైన్ క్రాస్ చేయడం కోసం ఉన్న బ్రిడ్జి మరమ్మత్తులు నోచుకోక శిథిలమైపోతున్నదని అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం లేదు అని శుక్రవారం నెహ్రూ పార్క్ దగ్గర సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించినారు అనంతరం జరిగిన కార్యక్రమానికి సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఇర్రి అహల్య పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూజి ఈరోజు బ్రిడ్జి మధ్యలోని రైల్వే ట్రాక్ ఇరువైపులా మెట్ల దారిని పరిశీలించి అక్కడి దారుణ పరిస్థితిని వివరిస్తూ వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం జనగామ పట్టణంలో మధ్యన ఉన్న రైల్వే లైన్ వల్ల వాహనదారులకు ప్రయాణికులకు రాకపోకలకు రైలు గేటు పడ్డప్పుడు ఇబ్బందులు కావడం అలాగే ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఘటనలు అనేకం ఉండటం వల్ల ఆనాటి ప్రభుత్వం నెహ్రూ పార్క్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు ముందు చూపుతో బ్రిడ్జి నిర్మాణం చేసిందని తెలిపారు.నాటు నుండి నేటి వరకు 40 సంవత్సరాలు గడిచిన బ్రిడ్జికి కనీస మరమ్మత్తులు కూడా ఇప్పటివరకు చేయలేదని దీని ఫలితంగా ఎక్కడికక్కడ పెచ్చులూడి పడుతున్నాయి పగుళ్లు కూడా పట్టిందని అన్నారు. కాబట్టి జిల్లా కలెక్టర్ స్పందించి బిర్జికి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా బ్రిడ్జి మధ్యలో రైల్వే లైన్ కు ఇరువైపులా మెట్ల దారి ఏదైతే ఉందో దాని చుట్టూ ఉండే రైలింగ్ కూలిపోయింది కనీసం ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఎప్పుడు పెచ్చులు ఊడి క్రింద నడిచే ప్రజల పైన వాహనదారుల పైన పడే ప్రమాదం ఉందని తెలిపారు.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులను బ్రిడ్జి తనిఖీ నిర్వహించి మరమ్మత్తులు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ని కోరుతున్నామని తెలిపారు. లేకుంటే ఈ విషయం ప్రజలలో చర్చ జరిపి ప్రజల్ని సమీకరించి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొత్తుకునూరు ఉపేందర్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం బాల్న వెంకట మల్లయ్య పల్లెర్ల లలిత శాఖా కార్యదర్శులు బండ సౌందర్య లింగాల సుగుణ ధరావత్ మహేందర్ మల్లేష్ రాజ్ మమత గాడి శివ ఉపేందర్ మునీర్ ఆర్య పుత్కూరి కనకాచారి గట్టయ్య నాగరాజు మైసయ్య దూసరి నాగరాజ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# సొంత ఇంటి కలనునెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

మణుగూరు, ఆగష్టు 01 సామాన్యుడి అస్త్రం:





ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటిగూడెం, చొప్పాలా గ్రామ పంచాయతీలలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ మంజూరు చేసి నిర్మిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో, సోనియమ్మ దీవెనలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇక్కడ పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కలలు నెరవేరుతున్నాయని అన్నారు. లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శుక్రవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన శ్రీగిరిపల్లి పోచయ్యకు 26000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,కరోల్ల బాలకృష్ణ.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



మర్కూక్ మండల్ పాములపర్తి గ్రామం లో మంగి రాములు అనారోగ్యం తో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి గారు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది పాల్గొన్నవారు కొండపోచమ్మ డైరక్టర్ కిషన్, పద్మ నర్సింలు,క్రాంతికుమార్, లక్ష్మణ్,రాజయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ నెల్లుట్ల నరసింహ రావు జ్ఞాపకార్థం ఉచిత కంటి ఆపరేషన్లు పరీక్షలు మందులు




జనగామ,ఆగస్టు 01 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

జనగామ పట్టణంలో బిజెపి సీనియర్ నాయకులు జనగామ బీజేపీ నాయకులం దరికీ పెద్ద దిక్కుగా ఉన్నటువంటి కీర్తిశేషులు నెల్లుట్ల నరసింహారావు జ్ఞాపకార్థం రమాదేవి ఫంక్షన్ హాల్ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి పరీక్షలు ఉచిత కంటి ఆపరేషన్లు మరియు ఉచిత మందులు అన్నీ కూడా ఒకే చోట చేయబడుతున్నాయి. వారం రోజులుగా ఈ కార్యక్రమం 5 తారీకు వరకు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమం కీర్తిశేషులు నెల్లుట్ల నరసింహారావు కుటుంబ సభ్యులు మొబైల్ ఆపరేషన్ థియేటర్, డాక్టర్ అలెక్స్ ని చెన్నై నుండి తీసుకొని వచ్చి పేద ప్రజలందరికీ ఉన్న చోటనే అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నటువంటి కుటుంబ సభ్యులకు జనగామ బిజెపి పట్టణ శాఖ తరపున అభినందనలు తెలియజేస్తున్న జనగామ బీజేపీ కీర్తిశేషులు నెల్లుట్ల నరసింహారావు ఆప్తులు అయినటువంటి కొంతం శ్రీనివాస్ తేలి అశోక్ గారు, పెండ్యాల మహిధర్ రావు, పెద్దోజు జగదీష్ , దూసరి శివకృష్ణ ఆకుల క్రాంతి మొదలగువారు.

## బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి జనగామ అమ్మ ఫౌండేషన్

జనగామ,ఆగస్టు 01 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక




జనగామ పట్టణంలోని జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఐదు రోజులు దీక్షలు చేపడుతున్న బ్రిడ్జ్ సాధన సమితి అధ్యక్షులు యాసారపు కరుణాకర్ వారు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలను సందర్శించినా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ మాట్లాడుతూ జనగామ మండలం గానుగుపాడు చిటకోడూర్ మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒక సమస్యపై రిలే నిరాహార దీక్షలు చేసిన ప్రభుత్వం అధికారులు స్పందించాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు

అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు సంఘీభావం తెలిపినరు కోయాడ రవి పండుగ నరేష్ నల్ల వినోద్ మద్దెల కార్తీక్ బింగి నరసింహులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ములుగు మండల్

బస్వాపూర్ గ్రామంలో మాజీ వార్డు మెంబర్ కార్యకర్త చీరాల నర్సయ్య స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సాయం అందచేయడం జరిగింది ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి. భారత రాష్ట్ర సమితి యువజన విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా ములుగు మండల జడ్పీటీసీ జయమ్మ అర్జున్ గౌడ్ మండల సీనియర్ నాయకులు.

## నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న చిట్కుల మహిపాల్ రెడ్డి



సిద్దిపేట

ప్రజ్ఞాపూర్ హైవేలో ఈషా రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్కుల మైపాల్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్యమైన ఆహారాన్ని అందించాలనీ మహిపాల్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి,గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,సింగం రాజు,జానీ భాయ్,నేత నాగరాజు,మహబూబ్,నదీమ్,ముకుంద్ రెడ్డి,రింకు,శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారుగజ్వేల్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్ట్ బాల్ రాజ్ గౌడ్‌కు సన్మానం



సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం స్తానిక రామాలయంలో ఎవి న్యూస్ నేటితరం దినపత్రిక జర్నలిస్ట్ బాలరాజ్ గౌడ్ కు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ నాయకులు గంప శ్రీనివాస్, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు అని జర్నలిస్ట్ గా విశేష సేవలు అందిస్తూ అందరి అభిమానం సంపాదించుకున్న జర్నలిస్ట్ బాలరాజు గౌడ్ కు చిరు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకల్లో హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



సామాన్యుడు అస్త్రం - వైరా

ఈ రోజు ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం సందర్భంగా జూలూరుపాడు మండలం పడమట నర్సాపురం సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఆటో డ్రైవర్లకు అందరికి శుభాకాంక్షలు తెలిపి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన వారికి పండ్లు, జ్యూస్ పంపిణీ చేసిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు గారు

# రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు న్యాయం కావాలంటూ ధర్నా...

**ఇంటి పర్మిషన్...ఇదో టెన్షన్... అనుమతులకు కఠిన నిబంధనలు..**

**బాధితులకు తప్పని తిప్పలు... న్యాయం చేయాలంటూ ఎంపీడీవో ఆవరణలో బైటయించిన బాధితులు..**

**అధికారులారా ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వండి.. మాకు అన్యాయం చేయొద్దు**

**జిల్లేడు చౌదరిగూడా రెడ్ హిల్స్ వెంచర్ బాధితుల ఆందోళన**

సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ జిల్లేడు చౌదరి గూడెం మండలం లాల్ పహాడ్ వద్ద గత 12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన రెడ్ హిల్స్ వెంచర్ పై అధికారులు విధించిన స్టేతస్కో నిర్ణయం సముచితం కాదని వెంటనే నిబంధనను ఎత్తివేసి పేదలు కొనుక్కున్న ఇళ్ల స్థలాలకు అనుమతి ఇవ్వాలని రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం షాద్ నగర్ మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు మిట్టె బాలరాజ్ వీరయ్య రమేష్ జంగమ్మ మల్లమ్మ వీరమని కృష్ణయ్య నర్సింలు పుష్పమ్మ గోపాల్ చంద్రశేఖర్ మహేందర్ వెంకటేష్ తదితరులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. 12 ఏళ్ల క్రితం రెడ్ హిల్స్ వెంచర్ ద్వారా ప్లాట్లను కొన్నామని అయితే కొంతమంది దీనిపై దౌర్జన్యం చేసి తమకు ఇండ్ల స్థలాల్లో నిర్మాణాలు జరగకుండా అన్ని విధాలు అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. గతంలో తమ స్థలాలను యంత్రాల ద్వారా చదును చేయించారని అప్పట్లో పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించగా కేసులు కూడా కొంతమంది పై నమోదయ్యాయని తెలిపారు. అయితే గతంలో మూడు పర్యాయాలు కోర్టులో ప్రతివాదులు కేసులు వేసినప్పటికీ అవి వీగిపోయాయని మళ్లీ మరో కేసు వేసి కాలయాపన చేస్తున్నారని దాని అడ్డంగా పెట్టుకుని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) ఏకపక్షంగా ఇళ్ల నిర్మాణం చేపట్టకుండా




స్టేటస్కో విధించారని ఆరోపించారు. పద్మారం ప్రాంతంలో డ్యాం నిర్మాణం జరిగితే తమ ఇల్లు మునుగుతాయని అప్పట్లో భూములు అన్ని అపో సపోజ్ చేసి లాల్పహాడ్ వద్ద రెడ్ హిల్స్ వెంచర్లో ఇండ్ల స్థలాలు కొన్నామని పేర్కొన్నారు. ఇప్పుడు దీనిని వివాదం చేసి అధికారులు తమాషా చూస్తున్నారని పేర్కొన్నారు. గతంలో వినాయకుడు తమ ఇండ్ల స్థలాల హద్దులను చెరిపేసి ఆజమాయిషి చలయించారని ప్రస్తుతం వారే ఇదంతా కుట నడుపుతున్నారని అధికారులు వారి మాటలు పట్టించుకోని తమకు ఇండ్ల నిర్మాణాలు చేసుకోకుండా నిబంధనలు విధించారని వెంటనే ఈ నిబంధనలను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు..

# ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత

**షాద్ నగర్ "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 35 లక్షల 28వేల రూపాయల చెక్కుల పంపిణీ**

**ఆరు మండలాల్లో 62 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్

ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆరోగ్యానికి ప్రభుత్వ భరోసా కల్పిస్తున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లో 62 మంది 35 లక్షల 28వేల రూపాయల చెక్కులను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి పేదలకు వరమని అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే రేవంత్ రెడ్డి ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు అండనిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం వేల కోట్లను ఖర్చు చేస్తుందని వెంటనే బాధితులకు ఉపశమనం కల్పిస్తూ నగదును వారి ఖాతాల్లోకి జమా చేస్తుందని అన్నారు. నందిగామ మండలంలో ఐదు మంది లబ్ధిదారులకు 2 లక్షల 23 వేల రూపాయలు, కేశంపేట మండలంలో 9 మంది లబ్ధిదారులకు 3 లక్షల 20, వేల 500 రూపాయలు, కొందూరులో 10 మంది లబ్ధిదారులకు 4లక్షల 96వేలు, ఫరూక్ నగర్ మండలంలో 13 మంది లబ్ధిదారులకు



6లక్షల 41వేల 500 రూపాయలు, షాద్ నగర్ టౌన్ లో 6మంది లబ్ధిదారులకు
7లక్షల 21వేల రూపాయలు, కొత్తూరులో 11 మంది లబ్ధిదారులకు 6లక్షల 35వేలు, జిల్లేడు చౌదరి గూడెం మండలంలో 5 మంది లబ్ధిదారులకు 2లక్షల 41 వేలు, ఇంకా మరి కొంతమందికి 2లక్షల 50వేల రూపాయల చెక్కులను అందజేసినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మొత్తం 62 మందికి
35లక్షల 28వేల రూపాయల చెక్కుల పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, నందిగామ మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహ యాదవ్, కేశంపేట మండల పార్టీ అధ్యక్షులు వీరేష్, కొందుర్గు మండల పార్టీ నాయకులు, చౌదరి గూడ మండల పార్టీ అధ్యక్షులు రాజు, ఫరూక్ నగర్ మండలం అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, షాద్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య, కొత్తూరు మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, లింగారెడ్డిగూడెం అశోక్, కృష్ణారెడ్డి, జంగారి రవి, సీతారాం తదితరులు పాల్గొన్నారు...

## బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ స్థాయి సమావేశం విజయవంతం చేయాలి

**మండల అధ్యక్షుడు రావుల సోమయ్య**

మణుగూరు, ఆగష్టు 01 సామాన్యుడి అస్త్రం:



కరకగూడెం మండలం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ యువ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అధ్వర్యంలో ఈ నెల 4న ఉదయం 10.00 గంటలకు మణుగూరు నందు పినపాక నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం ప్రధాన ఎజెండా స్థానిక సంస్థల ఎన్నికలు కోసం నిర్వహించడం జరుగుతుంది. కావున కరకగూడెం మండల సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,మాజీ వార్డు మెంబర్లు,గ్రామ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జనగామ కలెక్టర్‌కు ముస్లిం మైనార్టీ నాయకుల శాలువాతో సన్మానం

జనగామ,ఆగస్టు 01 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



జనగామ జిల్లా విద్యా రంగంలో గొప్ప పురోగతి సాధించింది. దేశ వ్యాప్తంగా విడుదలైన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఎఎస్) ఫలితాల్లో జనగామ జిల్లా 50వ స్థానాన్ని దక్కించుకుంది. ఈ క్రమంలో జిల్లాలో విద్యా వ్యవస్థను సమర్థంగా పర్యవేక్షించి, పాఠశాలలు, కళాశాలలు సందర్శించి విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చిన కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సేవలను గుర్తించి ముస్లిం మైనార్టీ నాయకులు శుక్రవారం శాలు వాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా, ఆర్టీసీ కాలనీ ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. కలెక్టర్ శ్రీ షేక్ రిజ్వాన్ భాషా నిబద్ధత, పర్యవేక్షణ వల్లే జిల్లాకు ఈ గౌరవ ప్రద స్థానం లభించిందని అభిప్రాయపడ్డారు. విద్యా రంగాన్ని అభివృద్ధి చేసే విధంగా తీసుకున్న చర్యలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ అధ్యక్షుడు మహమ్మద్ మోహినుద్దీన్, ఇమామ్ ఇమ్రాన్ అహ్మద్, నాయకులు అక్బర్ భాయ్, ఆసిఫ్, జావిద్, నిజాం, సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అనుష్కా శెట్టి 'ఘాటి' రిలీజ్ అప్పుడేనా?



అనుష్కా శెట్టి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఘాటి'. ఈ సినిమాలో విక్రమ్ ప్రభు మరో కీలక పాత్రలో నటించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో జాగర్ల మూడి రాధాకృష్ణ (క్రిష్) దర్శకత్వంలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. జూలైలో విడుదల కావాల్సిన ఈ సినిమా రిలీజ్ వాయిదా పడిన సంగతి తెలిసిందే. కాగా ఈ సినిమాను నవంబరులో రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారట మేకర్స్. వీఎఫ్ఎక్స్ వర్క్పై మరింత శ్రద్ధ పెట్టి, మంచి క్వాలిటీతో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్నది టీమ్ ప్లాన్. దీంతో ఓ దశలో సెప్టెంబరులో రిలీజ్ అనుకున్నప్పటికీ నవంబరులో అయితే మరిన్ని థియేటర్స్ కూడా దొరకుతాయని, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్కు మరింత సమయం లభిస్తుందని కూడా చిత్రయూనిట్ ఆలోచిస్తోందట. అయితే ఈ విషయంపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది. 'ఘాటి' సినిమా తెలుగు, తమిళ, హిందీ, మలయాళంతో సహా పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది. ఈ సినిమాకు సంగీతం: నాగవెల్లి విద్యాసాగర్.

## శివకార్తికేయన్ 'మదరాశి' నుంచి 'సెలవిక కన్నమ్మా' రిలీజ్

తమిళ నటుడు శివకార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం 'మదరాశి' ఈ సినిమాకు దిగ్గజ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీ లక్ష్మీ మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'అమరన్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత శివకార్తికేయన్ నుంచి ఈ సినిమా వస్తుండటంతో మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ చిత్రం సెప్టెంబర్ 5, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కన్నడ నటి రుక్మిణి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ మొదటి సింగిల్ 'సెలవిక కన్నమ్మా' అనే పాటను విడుదల చేశారు. లవ్ ఫెయిల్యూర్గా ఈ పాట ఉండబోతుందని లిరిక్స్ చూస్తే అర్థమవుతుంది.






## ఓటీటీలో 'హరి హర వీరమల్లు'.. నెలరోజుల్లోనే స్ట్రీమింగ్!


పవన్ కల్యాణ్ నటించిన తొలి పాన్-ఇండియన్ సినిమ 'హరి హర వీరమల్లు' నెలరోజుల్లోనే ఓటీటీలోకి రానుంది. ఈమేరకు సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. జులై 24న విడుదలైన ఈ చిత్రానికి క్రిష్, జ్యోతికృష్ణ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. సుమారు రూ. 250 కోట్లతో ఎ.ఎం.రత్నం నిర్మించారు. అయితే, మొదటి ఆటతోనే భారీ డిజాస్టర్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో సుమారు రూ. 110 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ మాత్రమే సాధించినట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి రానుందని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. 'హరి హర వీరమల్లు' ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ఆగష్టు 22న ఈ చిత్రాన్ని ఓటీటీలో విడుదల చేయాలని మొదట డీల్ సెట్ చేసుకున్నారట. అయితే, సినిమా డిజాస్టర్గా మిగలడంతో నిర్మాతలు తమ ప్లాన్‌లో మార్పులు చేస్తున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వైరల్ అవుతుంది. తాజా సమాచారం ప్రకారం వీరమల్లు డిజిటల్ విడుదల విషయంలో పరిశీలిస్తున్నారట.. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్ట్రీమింగ్‌కు తీసుకురావలనే ప్లాన్‌లో ఉన్నారట. అదే జరిగితే 30రోజుల్లోనే ఓటీటీలోకి వచ్చేసినట్లు అవుతుంది. అయితే, ఓటీటీ విడుదల విషయంలో మేకర్స్ ఎలాంటి ప్రకటన చేయలేదు. 'హరి హర వీరమల్లు' విడుదలతోపాటు వివాదాలను కూడా తీసుకొచ్చింది. కోహినూర్ వజ్రానికి చరిత్రలో ఒక ప్రత్యేక స్థానమున్నది. దానిది అంతర్జాతీయ ఖ్యాతి. అయితే, ఈ చారిత్రక అంశాల మధ్య వీరమల్లు అనే కల్పిత పాత్రను ప్రవేశపెట్టి ఈ సినిమా తీయడంతో చాలామంది తప్పుబట్టారు. కల్పిత వీరమల్లు ఔరంగజేబుతో పోరాడి గోల్కొండకు వజ్రాన్ని ఎలా తీసుకువస్తాడనేది సినిమా కథగా చెప్పడం ఏంటంటూ విమర్శించారు. ఫాంటసీ పేరుతో చరిత్రను వక్రీకరించడం.. ఆ వక్రీకరణ ద్వారా సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా సినిమా ఉందంటూ కొందరు పేర్కొన్నారు. ఇలా అనేక కారణాల వల్ల సినిమాకు ఎక్కువ నష్టం జరిగింది.

## కింగ్డమ్ ఫస్ట్‌డే కలెక్షన్స్.. కెరీర్ బిగ్గెస్ట్ ఓపెనింగ్

హీరో విజయ్ దేవరకొండ కోటి ఆశలు పెట్టుకున్న కింగ్డమ్ మూవీ జూలై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు కొంత నెగెటివ్ టాక్ ఉన్నప్పటికీ పాజిటివ్ టాకే ఎక్కువగా వినిపిస్తోంది. దీంతో ఫస్ట్ రోజు కలెక్షన్స్ ఎంతన్నదానిపై అందరి దృష్టి పడింది. కానీ, ఎవరి లెక్కలకు అందనంతంగా భారీ కలెక్షన్స్ వచ్చాయి. కింగ్డమ్.. తొలి రోజు ఏకంగా రూ.39 కోట్లు రాబట్టింది.

**హిట్టు కొట్టినం :** ఈ మేరకు చిత్రయూనిట్ అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌ను రౌడీ హీరో షేర్ చేస్తూ మనం (హిట్) కొట్టినం అని సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ఇది విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్..! ఇకపోతే కింగ్డమ్ వీకెండ్‌లో రాలేదు, అందులోనూ హాలీడే అసలే లేదు. అయినా ఈ రేంజ్‌లో కలెక్షన్స్ రావడంతో విజయ్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. లైగర్ మూవీ వచ్చినప్పుడు ఎన్నెన్ని మాటలన్నారు.. అప్పుడు ఎత్తిన నోళ్లు దించుకునేలా మా హీరో కింగ్డమ్‌తో సమాధానం చెప్పాడని సంతోషపడుతున్నారు.

**ఆ సినిమాలతోనే పోటీ :** అయితే ఈ చిత్రానికి.. మహావతార్ నరసింహ, సయారా చిత్రాల నుంచి గట్టి పోటీనే ఉంది. హరిహర వీరమల్లును జనాలు ఎలాగో లైట్ తీసుకున్నారు కాబట్టి ఇదేమంత పోటీ కాదు. ముమ్ముందు కింగ్డమ్ ఎన్ని బాక్సాఫీస్ రికార్డులు బ్రేక్ చేస్తుందో చూడాలి! కింగ్డమ్ సినిమా విషయానికి వస్తే.. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే హీరోహీరోయిన్లుగా నటించారు. సత్యదేవ్, వెంకటేశ్, కసిరెడ్డి కీలక పాత్రలు పోషించారు. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. అనిరుద్ రవిచందర్ సంగీతం అందించాడు





## నాని 'ది ప్యారడైజ్' గ్యాంగ్‌స్టర్ లుక్ వైరల్.. 2026లో మోస్ట్ అవైటెడ్ మూవీగా..!



దసరా విజయంతో నేషనల్ లెవెల్‌కి ఎదిగిన నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు మరోసారి డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో జట్టుకట్టాడు. ఈ కాంబినేషన్‌లో రూపొందుతున్న కొత్త యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను నాని కెరీర్‌లోనే అతిపెద్ద బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. 1980-90 సమయంలో హైదరాబాదు గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించనుండగా, ఈ ప్రాజెక్ట్‌ను 2026 మార్చి 26న గ్లోబల్‌గా విడుదల చేయనున్నారు. ఇటీవల లీక్ అయిన నాని లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో నాని మాస్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపిస్తున్న ఈ లుక్‌కి అభిమానులు ఫిదా అయ్యారు. "ఇది నాని కెరీర్‌లో బెస్ట్ లుక్" అంటూ కామెంట్ల వర్షం కురుస్తోంది. గతంలో 'దసరా'లో వచ్చిన రఫ్ అండ్ టఫ్ లుక్‌ను మించి ఉండేలా ఈ గెటప్ ఉండడం సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. నాని ఈ సినిమాకోసం ఫిజికల్‌గా చాలా మారిపోయారు. లీన్‌గా, మసిల్డ్ బాడీతో అద్భుతంగా ట్రాన్స్‌ఫామ్ అయిన నాని, ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్‌తో స్క్రీన్‌ను షేక్ చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్.సినిమాకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఆల్బమ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మోహన్ బాబు, కయాదు లోహార్, రాఘవ జూయల్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన 'రా స్టేట్‌మెంట్' వీడియోకు విశేష స్పందన వచ్చింది. ప్యారడైజ్‌కి సంబంధించిన ప్రతి అప్డేట్‌కు ప్రేక్షకులు ఉత్సాహంగా స్పందిస్తున్నారు. ఈ క్రేజ్ చూస్తుంటే, 'ది ప్యారడైజ్' 2026లోనే కాదు, నాని కెరీర్‌లో కూడా ఓ మైలురాయిగా నిలవనుందని నిశ్చయంగా చెప్పవచ్చు. మూవీ కోసం ఫ్యాన్స్ అయితే ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## అశ్విన్‌బాబు బర్త్ డే స్పెషల్.. వచ్చినవాడు గౌతమ్ నుంచి పోస్టర్ రిలీజ్



అశ్విన్‌బాబు హీరోగా మామిడాల ఎం.ఆర్.కృష్ణ దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి రూపొందిస్తున్న మెడికల్ యాక్షన్ మిస్టరీ 'వచ్చినవాడు గౌతమ్'. ఇవాళ (ఆగస్టు 1) అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకు విషెస్ చెబుతూ మేకర్స్ ఒక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో అశ్విన్‌బాబు ఇంటెన్స్ లుక్‌లో కనిపించాడు. కాగా, ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది. 'ధర్మం దారి తప్పినప్పుడు.. ఏ అవతారం రానప్పుడు.. వచ్చినవాడు గౌతమ్' అంటూ మంచు మనోజ్ వాయిస్ ఓవర్‌తో మొదలయ్యే టీజర్ కథానేపథ్యం, యాక్షన్ ఆసక్తిని రేకిత్తించాయి. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయ్యింది. ఇటీవల భారీ బడ్జెట్‌తో హైవోల్టేజ్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీతో ఈ యాక్షన్ సీక్వెన్స్ తీశారు.ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,%ఋ% గణేష్, కీలక పాత్రలు పోహిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. %వీ =% వర్మా ఎడిటర్.

## ఫరూఖ్ నగర్ మండలం నూతన ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన జయమాలిని

**విఓఏ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం**



సామాన్యుడి అస్త్రం షాద్ నగర్

రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం మహిళ సమాఖ్య నూతన ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన జయమాలిని. ఆమెకు మండల విఓఏ యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేసి బొకే ఇచ్చి స్వాగతం చేశారు. కొందుర్గ్ మండలం నుండి బదిలీపై వచ్చారు. అలాగే కొత్తగా ఎన్నికైన మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, కార్యదర్శి సులోచన, కోశాధికారి అలివేలునీ మరియు అకౌంటెంట్, ఆపరేటర్నీ కూడా విఓఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మొయినుద్దీన్, మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, రాజు నాయక్, లక్ష్మీ, అమరావతి, లావణ్య, సుమిత్ర, మంజుల, శిరీష, స్వప్న, మహేశ్వరి, రేష్మ, శివాని, సరోజ, భవానీ, అనిత, లావణ్య, చిట్టి , మరియు సిబ్బంది పాల్గొన్నారు..

## కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాండ్ల సురేష్



మణుగూరు, ఆగష్టు 01 సామాన్యుడి అస్త్రం:

మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో గల రైతు వేదిక ఎదురుగా నిర్మిస్తున్న మున్నూరు కాపు సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ (కళ్యాణ మండపం) నిర్మాణ పనులను పర్యవేక్షించిన మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాండ్ల సురేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ఎంతగానో కృషి చేస్తున్నారు ఎన్నికల ముందు మున్నూరు కాపు సంఘానికి ఇచ్చిన హామీ ప్రకారం మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి పనులు నాణ్యత ప్రమాణాలతో శరవేగంగా జరగటం వారి నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జా త్రిమూర్తులు, బడే రామ్మోహన్, పొన్నం రాము, వెంకటేశ్వర్లు పంచాయతీరాజ్ ఏఈ కర్నే పౌల్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ఉపఎన్నిక కాయం

**డా.రాజయ్య తిరిగి మళ్ళీ ఎమ్మెల్యే అవడం తథ్యం**

జనగామ,ఆగస్టు 01 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



రావుల తిరుమల్ రెడ్డి బి ఆర్ ఎస్ వి జనగామ జిల్లా కోఆర్డినేటర్ స్పీకర్ పదవిని అడ్డంపెట్టుకొని కాంగ్రెస్ చేసిన రాజ్యాంగ వ్యతిరేక ఫిరాయింపుల రాజకీయానికి సుప్రీం తీర్పు చెంప దెబ్బ లాంటిది.. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో రానున్న మూడు నెలల్లో స్టేషన్ ఘనపూర్లో ఉప ఎన్నిక రావడం కాయం

## నాగ బండి సుదర్శనం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

జనగామ,ఆగస్టు 01 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



జనగామ పట్టణానికి చెందిన ప్రముఖులు, జీడికల్ రామచంద్రస్వామి దేవాలయం మాజి చైర్మన్ శ్రీ నాగబండి సుదర్శనం ఈ రోజు పరమపదించిన విషయం తెలుసుకొని ఈ రోజు జనగామ పట్టణం లో వారి స్వగృహం లో నాగబండి సుదర్శనం భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుమారులు నాగబండి రవీందర్ మరియు ఉపేందర్ లను పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు పొన్నాల లక్ష్మయ్య మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఎండీ మాజీద్ బిజ్జల నవీన్ కుమార్ యాకుబ్ పాషా సౌడా మహేష్ ఆనంతుల ఆంజనేయులు రాజ్ కుమార్ తుంగ సతీష్ ఎండీ ఆజమ్ తదితరులు

# ఆటో డ్రైవర్ల ప్రభుత్వం ఆదుకోవాలి

జనగామ,ఆగస్టు 01 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



స్టేషన్ ఘనపూర్ బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్ ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మూడు పైయ్యల బండి బ్రతుకు పోరులో బతుకు భారమై అమరులైన ఆటో డ్రైవర్లు అన్నలకు నివాళ్ళు తెలియజేస్తూ మీ అందరికి జై భీమ్ తెలుపుతూ జై ఆటో డ్రైవర్ అన్న జై జై ఆటో డ్రైవర్ అన్న ఎంతో ఉన్నత చదువులు చదివి ఉద్యోగం రాక కుటుంబాన్ని ఆదుకోవాలని కోటి ఆశలతో ఆటో నే జీవిత ఉపాధిగా జీవనం కొనసాగిస్తున్న తరుణంలో ఉచిత బస్సు ను మహిళకు ఇచ్చి, ఆటో డ్రైవర్ల పొట్టకోటినదుకు ప్రభుత్వం వారిని ఆదుకోవాలి. అప్పులు చేసి మరి ఆటోను కొని నడుపుతున్నారు, అప్పులు తీరక అప్పుల బాధతో ఆత్మహత్యలు చేస్తుకుంటున్నారు,ఆటో డ్రైవర్ల కన్నీళ్లకు ప్రభుత్వంమే కారణం. రోజంతా నడిపిన పూట గడవడం లేదు,ఆటో నడవక పోతే పస్తులుండవసి వస్తుంది కావున వారి న్యాయమైన డిమాండ్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి.

ఆటో డ్రైవర్లు డిమాండ్ లు వారి:

1)ఆటో డ్రైవర్లు పిల్లలకు విద్య మరియు ఆరోగ్య భద్రత కల్పించాలి.

2)ఆటో డ్రైవర్లు ఆక్సిడెంట్ లో మరణిస్తే వారి కుటుంబానికీ 20 లక్షలు అంగవైకల్యం ఐతే 10 లక్షలు కల్పించాలి.

3) రాష్ట్ర బడ్జెట్ లో ఆటో డ్రైవర్లు కు 1000 కోట్లు ప్రవేశ పెట్టాలి

4) నెలకు కనీసం పెన్షన్ 12 వేల రూపాయలు కల్పించాలి ఆటో డ్రైవర్లు తరుపున బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్ రాష్ట్ర ప్రభుత్వంన్నీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుర్రం కుమార స్వామి,స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్,గుండె అరుణ్ కుమార్,చేరిపల్లి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయుల ఘన సన్మానం

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :



జమ్మికుంట మున్సిపాలిటీ కొత్తపల్లి గ్రామానికి చెందిన చేయూత్ ఫౌండేషన్ వ్యస్థాపక అధ్యక్షుడు దూడపాక శ్రీనివాస్ ఇటీవల న్యాయవాద విద్య పూర్తిచేసి తెలంగాణ బార్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని న్యాయవృత్తిని ప్రారంభించిన సందర్భంగా అభినందిస్తూ శాల్వతో సన్మానించారు. గతంలో కోవిడ్ సమయంలో చేయూత్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారని, రానున్న రోజుల్లో తను న్యాయవృత్తి ద్వారా ఎంతో మంది సామాన్య ప్రజలకు న్యాయమైన హక్కుల కోసం సేవలు అందిస్తూ సమాజంలో సముచిత స్థానంలో నిలవాలని కోరారు. ఈ సందర్భంగా దూడపాక శ్రీనివాస్ న్యాయవాది మాట్లాడుతూ డా. బి ఆర్ అంబేద్కర్ అందించిన విద్యా హక్కు ద్వారానే ఈ రోజు న్యాయవాదిగా ఈ సమాజానికి సేవలందించే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాజ్యాంగం కల్పించిన పేద ప్రజల న్యాయమైన హక్కుల తన వంతు తోడ్పాటు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఇల్లంతకుంట మండల మాజీ సర్పంచులు రాజ్ కుమార్, రమేష్,సదానందం,నాయకులు రవీందర్ లు ఉన్నారు.

## మొక్కలు నాటి, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**వందరోజుల పనులను తనిఖీ చేసిన మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ సాయినాథ్..**





సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

హుజురాబాద్ మునిసిపల్ పరిధిలో జరుగుతున్న 100 రోజుల పారిశుద్ధ్య పనులను శుక్రవారం మున్సిపల్ డిప్యూటీ డైరెక్టర్ వి. సాయినాథ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో జమ్మికుంట రోడ్ లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను, మొక్కల పెంపకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక మొక్కను నాటారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి జరుగుతున్న పనులను ఆయన మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్యను అడిగి తెలుసుకున్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీకి పారిశుధ్యం కోసం వచ్చిన నిధులను ఎలా ఖర్చు చేస్తున్నారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా హుజురాబాద్ కు 1.73 లక్షల రూపాయలు మంజూరయ్యాయని వాటి ఖర్చు చేస్తే మరిన్ని నిధులు మంజూరు అవుతాయని అన్నారు. పట్టణంలో విరివిగా మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, పలువురు వార్డు ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మె సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

**స్థానిక ఎన్నికల అభ్యర్థుల గెలుపు కోసం మాట్లాడిన చైర్మన్**
**ప్రచార కార్యక్రమాలలో పాల్గొనాలని కోరిన మార్కెట్ కమిటీ చైర్మన్**

సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం బచ్చల శ్రీకాంత్






హైదరాబాదులో, ప్రముఖ హీరోయిన్, కాంగ్రెస్ పార్టీ శాసనమండలి సభ్యురాలు విజయశాంతి ని మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడైన ఎనుముల తిరుపతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన హుజురాబాద్ నియోజకవర్గ హనుమకొండ జిల్లా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రచార కార్యక్రమాలలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని విజయశాంతి తౌటం ఝాన్సీరాణి కోరనైనది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పోతనవేన రాజ్ కుమార్ పాల్గొన్నారు

## గుమ్మడి మల్లేశం సేవలు మరువలేం

**కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్.**

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :




కరీంనగర్ జిల్లా కేడిసిసి బ్యాంక్ గొల్లపల్లి శాఖ మేనేజర్ గా విధులు నిర్వహించిన గుమ్మడి మల్లేశం ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం రోజున కరీంనగర్ కేడీసీసీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టెస్కాబ్ , చైర్మన్ కోదూరి రవీందర్, వైస్ చైర్మన్ పింగిలి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పింగిలి రమేష్ మాట్లాడుతూ గుమ్మడి మల్లేశం ఉద్యోగ విరమణ తర్వాత తాను మంచి శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలన్నారు, మల్లేశం అటెండర్ స్థాయి నుంచి మేనేజర్ స్థాయి వరకు ఎదగడం చాలా గొప్పదన్నారు. గౌరవం ఇవ్వడంలో నాంది మల్లేశం .చదువుతో పని లేకుండా ట్యాలెంట్ లో పైకొచ్చిన వ్యక్తి. అయన వినయ విధేయతతో పనిచేసి ఉద్యోగ ధర్మం పాటించిన వ్యక్తి మల్లేశం అన్నారు. బ్యాంక్ యొక్క విధివిధానాలు పాటిస్తు సేవలందించారు. సంస్థ ఉన్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. 30 సంవత్సరాలు బ్యాంకు సేవలు అందించి రిటైర్మెంట్ కూడా సంతోషం అన్నారు ఏ పని చెప్పిన అంకితభవంతో పనిచేశారన్నారు.

## ఉప్పల్ రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం బచ్చల శ్రీకాంత్



హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలం ఉప్పల్ రైల్వే బ్రిడ్జి పనులను గురించి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ బ్రిడ్జి కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడే 90 శాతం పూర్తయిందని, మిగిలిన 10% పూర్తి చేసే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం ప్రదర్శించాయని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీలో పలుమార్లు ఉప్పల్ బ్రిడ్జి పూర్తిచేయాలని డిమాండ్ చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి పూర్తి స్థాయిలో పనులు ముగించాలని అన్నారు. వెంటనే బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతంగా చూడాలని అధికారులకు సూచించారు.